పది ఫలితాల్లో విజయకేతనం


విద్యార్థి మణికంఠకు స్వీట్లు తినిపిస్తున్న తల్లిదండ్రులు


సీహెచ్ మహేంద్ర (568)


రాగిపిండి నవీన్ (567)


షేక్.షాహిద్‌వలి (566)


టి.హర్షనిఖిల్ (566)


పల్లపోలు త్రివేణి (575)


ఆర్ రేవంత్ కుమార్ (575)

కనిగిరి రూరల్: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. మొత్తం 777 మంది పరీక్షలు రాయగా 591 మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని 76 శాతం ఉత్తీర్ణత శాతం వచ్చినట్లు అధికారులు తెలిపారు. అందులో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని ఏ మణికంఠ అత్యధికంగా 582 మార్కులు సాధించగా, జెడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఏ తేజస్వినీ 571 మార్కులు సాధించింది. అలాగే వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సీహెచ్ మహేంద్ర 568, కె.మధుప్రియ 565, ఏ వైష్ణవీ, మహి 561, బి.నందిని 560, ఎం నివాస్ 553, ఎం విష్ణువర్ధన్‌రెడ్డి 530, ఏ ధర్మతేజ 547, ఆర్ సంజీవినాయక్ 503, సీహెచ్ భరద్వాజ్ 508, బి.వెంకట రెడ్డి 516 మార్కులు సాధించారు. అలాగే గురువాజీపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 41 మంది పరీక్షలు రాయగా 41 మంది నూరు శాతం ఫలితాలు సాధించారు.

గురువాజీపేట జిల్లా పరిషత్‌లో 41 మందికి 41 మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల నుంచి ఏ వైష్ణవి 561 మార్కులు సాధించింది.

చింతలపాలెం పాఠశాల నుంచి 41 మందికి గాను 17 మంది, దిరిశవంచ పాఠశాల నుంచి 57 మందికి గాను 39 మంది ఉత్తీర్ణులయ్యారు.

జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ నుంచి 144 మందికి గాను 91 మంది ఉత్తీర్ణులు కాగా ఏ తేజస్విని 571 మార్కులు సాధించింది. బాలుర హైస్కూల్ నుంచి 85 మందికి గాను 39 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏపీ మోడల్ స్కూల్ నుంచి 96 మందికి గాను 85 మంది ఉత్తీర్ణులు కాగా మణికంఠ 582 మార్కులు సాధించాడు. తాళ్లూరు జెడ్పీ హైస్కూల్ నుంచి 45 మందికి గాను 31 మంది ఉత్తీర్ణులు కాగా ఎం నవీన్ 553 మార్కులు సాధించాడు. కొత్తేరువారిపల్లి జెడ్పీ హైస్కూల్ నుంచి 59 మందికి గాను 49 మంది ఉత్తీర్ణులు కాగా ఎం విష్ణువర్ధన్ 530 మార్కులు సాధించాడు. కంచర్లవారిపల్లి జెడ్పీ హైస్కూల్ నుంచి 135 మందికి గాను 120 మంది ఉత్తీర్ణులు కాగా కె.మధుప్రియ 565 మార్కులు సాధించింది. పాతపాడు జెడ్పీ హైస్కూల్ నుంచి 35 మందికి 32 మంది ఉత్తీర్ణులు కాగా సీహెచ్ మహేంద్ర 568 మార్కులు సాధించాడు. కనిగిరి కేజీబీవీ నుంచి 33 మందికి గాను 25 మంది ఉత్తీర్ణులు కాగా బి.నందిని 560 మార్కులు సాధించింది. లింగారెడ్డిపల్లి జెడ్పీ హైస్కూల్ నుంచి 20 మందికి గాను 19 మంది ఉత్తీర్ణులు కాగా ఏ ధర్మతేజ 547 మార్కులు సాధించాడు. ఏపీ టీడబ్ల్యూఎస్(బి) కనిగిరి నుంచి 25 మంది హాజరు కాగా 19 మంది ఉత్తీర్ణులయ్యారు.

పామూరు: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు మొత్తం 396 మందికి గాను 329 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మార్కొండాపురం జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన రాగిపిండి నవీన్ 567, పామూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు చెందిన షేక్.షాహిద్‌వలి 566, టి.హర్షనిఖిల్ 566 మార్కులతో సత్తాచాటారు. మండలంలోని కంబాలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 52 మందికి గాను 50 మంది, బొట్లగూడూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 52 మందికి 47 మంది చిలంకూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 10 మందికి 9 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రతిభచాటిన విద్యార్థులను ఎంఈఓ ఆర్.రవీంద్రనాథ్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు అభినందించారు.

హనుమంతునిపాడు: పదో తరగతి ఫలితాల్లో మండలంలో 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మహమ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 69 మందికి 66 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో రామినేని రేవంత్‌కుమార్ 575, పల్లపోలు త్రివేణి 575, సానికొమ్ము వెంకటేశ్వరెడ్డి 573 మార్కులు సాధించారు. హెచ్‌ఎంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 64 మందికి 57 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో గోనా కావ్య 541 మార్కులు సాధించింది. సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 39 మందికి 36 శాతం ఉత్తీర్ణులయ్యారు. వారిలో వై షాలీన్ 564, కె. జోత్స్న ప్రియా 564 మార్కులు సాధించారు. నందనవనం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 36 మందికి 31 మంది ఉత్తీర్ణులయ్యారు. అదే విధంగా పెద్దగొల్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాల, చిన్న ముప్పాళ్లపాడు జిల్లా పరిషత్ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. కేజీబీవీలో వి.ప్రవల్లికి 565 మార్కులు సాధించింది. వాలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13 మందికి 11 మంది ఉత్తీర్ణులయ్యారు.

కందుకూరు రూరల్: కందుకూరులోని ఆరు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో 37 మందిగాను 32 మంది పాసై 86.49శాతం ఉత్తీర్ణత సాధించారు. కందుకూరు పరిధిలోని ఆరు ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతంలో ప్రథమ స్థానంలో నిలిచింది. 22 మంది ప్రథమ గ్రేడ్ మార్కులు సాధించారు. అదే విధంగా మండలంలోని పలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 28 మందికి 22 మంది పాసై 78.57శాతం ఉత్తీర్ణత సాధించగా 17 మంది ప్రథమ గ్రేడ్‌లో నిలిచారు. మాచవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 66 మందికి గాను 39 మంది పాసై 59.09 శాతం ఉత్తీర్ణత సాధించగా 27 మంది ప్రథమ గ్రేడ్‌లో నిలిచారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 204 మందికి గాను 125 మంది పాసై 61.22 శాతం ఉత్తీర్ణత సాధించగా 92 మంది ప్రథమ గ్రేడ్‌లో నిలిచారు. జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 143 మందికి గాను 101 మంది పాసై 70.09 శాతం ఉత్తీర్ణత సాధించగా 62 మంది ప్రథమ గ్రేడ్ సాధించారు. జి.మేకపాడు ఏపీ మోడల్ స్కూల్‌లో 34 మందికి గాను 20 మంది పాసై 58.82శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన యు వెంకట లక్ష్మి స్వాతి 579 మార్కులతో కందుకూరులోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించింది. తండ్రి ఓ ప్రైవేట్ కళాశాలలో అటెండర్‌గా పనిచేస్తుండగా తల్లి టైలర్‌గా జీవనం సాగిస్తోంది. మ్యాథ్స్‌లో బాగా రాణించి లెక్చరర్ కావాలని ఉందని లక్ష్మి స్వాతి తన లక్ష్యాన్ని వివరించింది.

వలేటివారిపాలెం: పదో తరగతి ఫలితాల్లో చుండి ఆదర్శ పాఠశాల నుంచి 76 మందికి గాను 61 మంది ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ తెలిపారు. పాఠశాలకు చెందిన ప్రైగడ మహాలక్ష్మి 554, జాగర్లమూడి నిఖిల్ 551, ఇరుపనది కిరణ్ 540 మార్కులు సాధించారు. పాఠశాల నుంచి 10 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. మండలంలోని నలదలపూరు, శాఖవరం, పోకూరు ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈఓ రవికుమార్ అభినందించారు.

గుడ్లూరు: మండలంలోని బసిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. పాఠశాలకు చెందిన నరాల జ్యోత్స్న (560) మార్కులు, ఇడింపల్లి మహాలక్ష్మి(558), నరాల కావ్య (550), గొర్ల శృతి (549), నరాల కావ్య(545), దోర్శిల ప్రణవి(532), గొడపేరు సందీప్ (532), నరాల వాణి (518), కంచర్ల శ్రీవెన్నెల(505) మార్కులు సాధించారు.


సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి (573)


వి.ప్రవల్లిక (565)


యు.వెంకట లక్ష్మి స్వాతి(579)


ప్రైగడ మహాలక్ష్మి (554)


ఇరుపని కిరణ్ (540)


నరాల జ్యోత్స్న (560)

టెన్త్ ఫలితాల్లో ప్రతిభ చాటిన పేదింటి పిల్లలు

సింగరాయకొండ: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పేదింటి పిల్లలు ప్రతభ చాటారు. జరుగుమల్లి మండలం కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థినులు మల్లెల పరిమళ, దాచర్ల తేజస్విని 576 మార్కులు సాధించారు. పరిమళ తండ్రి శ్రీనివాసరావు, తేజస్విని తండ్రి రంజిత్‌కుమార్ ఇద్దరూ సన్నకారు రైతులు. మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన వీరిద్దరినీ హెచ్‌ఎం జల్లి శేఖర్‌బాబు అభినందించారు. పాఠశాలలో 99 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 45 మంది ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని హెచ్‌ఎం పేర్కొన్నారు.

సింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని జె.శ్రీలేఖ 566 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని హెచ్‌ఎం డి.భారతి తెలిపారు. గత నాలుగేళ్లుగా మండలంలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న తమ పాఠశాల ఈ ఏడాది కూడా ఆ ఒరవడిని కొనసాగించిందని పేర్కొన్నారు.

జ్యోతిబా పూలే స్కూల్లో నూరు శాతం ఉతీర్ణత

టంగుటూరు: స్థానిక మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు 17 మంది రాయగా నూరు శాతం ఉతీర్ణులయ్యారు. ఎస్.రోహిణి 522 మార్కులు, ఎం.శ్రీలక్ష్మి 482 మార్కులు, టి.మైథిలి 480 మార్కులు సాధించారు. మొదటి డివిజన్‌లో 13 మంది, రెండో డివిజన్‌లో ముగ్గురు, మూడో డివిజన్‌లో ఒకరు ఉతీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ భ్రమరాంబ తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు.


మల్లెల పరిమళ (576)


దాచర్ల తేజస్విని (576)


జె శ్రీలేఖ (566)

క్లుప్తంగా

ఘనంగా పోలేరమ్మతల్లి పొంగళ్లు


ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

కొండపి: జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలో పోలేరమ్మ తల్లికి ఆదివారం భక్తులు పూజలు చేశారు. ఆలయ ఆవరణలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవస్థానం వద్ద సందడి నెలకొంది.

పీసీపల్లిలో...


పోలేరమ్మకు పొంగళ్లు నిర్వహిస్తున్న భక్తులు

పీసీపల్లి: మండలంలోని కమ్మవారిపల్లి గ్రామంలో పోలేరమ్మ తల్లి, బంగారమ్మతల్లి, పోతురాజుకు పొంగళ్ల కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఆ గ్రామంలో పోలేరమ్మతల్లికి నూతనంగా గుడి కట్టించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొంగళ్ల కార్యక్రమం అత్యంతవైభవంగా జరిగింది.

నేటి నుంచి వేసవి శిక్షణ తరగతులు

గుడ్లూరు: ఎర్రన శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో చదవడం మా కిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఈ నెల 8వ తేదీ నుంచి జూన్ 11 వరకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు గ్రంథపాలకుడు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలు నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్న శిక్షణలో కథలు చదివి వినిపించడం, పుస్తకాలు చదవడం, పుస్తక సమీక్ష, స్పోకెన్ ఇంగ్లిష్, పెయింటింగ్, డ్రాయింగ్, బొమ్మలు తయారు చేయడం తదితర రంగాల్లో శిక్షణ ఇస్తామన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయ పునఃనిర్మాణానికి విరాళం

కందుకూరు అర్బన్: పట్టణంలోని అంకమ్మతల్లి దేవాలయం పునఃనిర్మాణానికి పల్లాపు కొండయ్య రూ.25,116లను కమిటీ సభ్యులు యెనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. కమిటీ సభ్యులు ఆవుల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి


గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

టంగుటూరు: పిల్లలు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని లైబ్రేరియన్ వర్ధనరాజు సూచించారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం 'చదవడం మాకిష్టం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గ్రంథాలయంలో సోమవారం నుంచి జూన్ 11వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ పేర్కొన్నారు. పిల్లలకు కథలు, కథనాలు, సృజనాత్మక కృత్యాలు నేర్పిస్తామన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలను గ్రంథాలయానికి పంపాలని కోరారు.

15న అరుణాచలానికి ప్రత్యేక బస్సు

మార్కాపురం టౌన్: అరుణాచల పుణ్యక్షేత్రానికి మార్కాపురం ఆర్టీసీ డిపో ద్వారా ఈ నెల 15న ప్రత్యేక బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఏఎస్ నరసింహులు తెలిపారు. 15వ తేదీ రాత్రి 9 గంటలకు మార్కాపురం నుంచి బయల్దేరి కానిపాకం, తిరుత్తణి, కంచి మీదుగా అరుణాచలం వెళ్తుందని, గిరి ప్రదక్షిణ అనంతరం 17వ తేదీ బయల్దేరి గోల్డెన్ టెంపుల్ దర్శనం తర్వాత మార్కాపురం చేరుకుంటుందని వివరించారు. చార్జీ రూ.2500గా నిర్ణయించినట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సర్పంచ్ ఆత్మహత్య

దర్శి: మండలంలోని రామచంద్రపురం గ్రామ సర్పంచ్ బాదం ధనలక్ష్మి ఆదివారం సాయంత్రం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నట్లు తెలుస్తోంది. ధనలక్ష్మి మృతితో ఆమె కుటుంబ సభ్యులు ,గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆమె కుమారుడు,కుమార్తె ఉద్యోగాలు చేస్తున్నారు. ధనలక్ష్మి మృతికి గల కారణాలు తెలియరాలేదు.

దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేత


టంగుటూరులో దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందిస్తున్న అశోక్‌బాబు తదితరులు

టంగుటూరు: నడవలేక ఇబ్బంది పడుతున్న ఇద్దరు దివ్యాంగులకు వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరలికూటి అశోక్‌బాబు చేతులమీదుగా ఆదివారం ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామానికి చెందిన రావినూతల ఏడుకొండలు, టంగుటూరు పోతుల చెంచయ్య వెస్టేట్ కాలనీకి చెందిన షేక్ మస్తాన్ తమ సమస్యలు తెలియజేయగా అశోక్‌బాబు స్పందించి ట్రైసైకిళ్లు మంజూరు చేయించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో, పోతుల చెంచయ్య వెస్టేట్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమాల్లో పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, పార్టీ నాయకులు బీసీడి ఉదయకుమార్, మన్నం వెంకయ్య, జిల్లా వికలాంగుల యూనియన్ అధ్యక్షుడు పసుమర్తి రాజేష్, సూదనగుంట వెంకటస్వామి, సింగరాయకొండ మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, శానంపూడి సర్పంచి బలికూర బ్రహ్మయ్య, గ్రామ కన్వీనర్ నారాయణ, సచివాలయ కన్వీనర్లు అదిపోగు రాములు, అడకా శ్రీరాములు, ఉప సర్పంచి రాంబాబు, ఉప్పలపాటి సత్యనారాయణరాజు, కసుకుర్తి నవీన్, పంతగాని నరసింగరావు, ఏడుకొండలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

దొరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం


సీసీ రోడ్డును పరిశీలిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: ఎమ్మెల్యే సహకారంతో కనిగిరి దొరువు ప్రాంతాన్ని పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 25 లక్షలతో దొరువు వద్ద నుంచి విజయ మార్తండేశ్వర స్వామి దేవస్థానం వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి దొరువును సుందరంగా తీర్చిదిద్ద నున్నట్లు చెప్పారు. ఆహ్లాదకరమైన ప్రాంతంగా రూపొందించేందుకు పచ్చదనం పెంపుదల చేపడతామన్నారు. సీసీ రోడ్డు పనుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కరీమున్ ఖాశింసా, విజయమార్తండేశ్వర దేవస్థాన కమిటీ అధ్యక్షుడు గొంట్లా మల్లికార్జునరావు, సాయిబాబా దేవస్థాన కమిటీ అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం, శానిటరీ సెక్రటరీ మాలకొండయ్య, భాస్కర్, అరుణోధర్ తదితరులు పాల్గొన్నారు.

దొంతులమ్మ గుడిలో చైర్మన్ గఫార్ ప్రత్యేక పూజలు

స్థానిక గార్లపేట రోడ్డులోని జగన్మాత దొంతులమ్మతల్లి గుడిలో కొలువైన జగజ్జననీ పోలేరమ్మ తల్లి పొంగళ్ల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు దేవకి సత్యావతి, పి అరుణోధర్‌లు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గఫార్, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు డాక్టర్ ఆర్ రామయ్య నాయుడు, టంగుటూరి గోవిందరావు, ఎం మాలకొండయ్య, కేబీవీ సుబ్బారావు, బ్రహ్మయ్య, చిన్నిగారి కొండలరావు, కేశవరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

38 మంది రక్తదానం



రక్తదానం చేస్తున్న దాతలు

సింగరాయకొండ: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం మాజీ పంచాయతీ కార్యదర్శి షేక్ వలి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఒంగోలు జీజీహెచ్ డాక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 38 మంది రక్తదానం చేసినట్లు వలి కుమారుడు కరిముల్లా తెలిపారు. సాయంత్రం జరిగిన సంతాప సభలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ.. గ్రామాల్లో అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శిగా వలి చేసిన సేవలను కొనియాడారు. షేక్ అల్లాఉద్దీన్, షేక్ కాలేషా, దొడ్డ మహీధర్‌రెడ్డి, చుక్కా అశోక్, షేక్ అబ్దుల్లా, దొడ్డ కరుణాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మోహినీ ఉత్సవం


చెన్నకేశవస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

హనుమంతునిపాడు: మండలంలోని చిన్న గొల్లపల్లి గ్రామం నాగులేటి ఒడ్డున వెలసిన లక్ష్మీ చెన్నకేశ్వస్వామి తిరునాళ్లను పురస్కరించుకొని 5వ రోజు మోహినీ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన బ్రహ్మంగారి నాటకం , ఇతర నాటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులకు అన్నదానం చేశారు.

భక్తిశ్రద్ధలతో గంగమ్మతల్లి అలంకరణ మహోత్సవం


ప్రత్యేక అలంకరణలో పాలేటి గంగమ్మ తల్లి

పీసీపల్లి: మండలంలోని వెంగళాపురంలో పాలేటి గంగమ్మ తల్లి అలంకరణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఉత్సవం, మంగళవారం తిరుణాళ్ల, బుధవారం పొంగళ్ల నిర్వహించనున్నట్లు శ్రీ భగరధి గంగమ్మ దేవస్థానం నిర్వాహకులు తెలిపారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

లింగసముద్రం: పేకాట శిబిరంపై దాడి చేసి ఏడుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. లింగసముద్రం నుంచి తిమ్మారెడ్డిపాలెం వెళ్లే రోడ్డు పక్కనే ఉన్న చిల్లచెట్లల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం తెలియడంతో సిబ్బందితో వెళ్లి దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారి వద్ద నుంచి రూ.18300 స్వాధీనం చేసుకున్నారు.

మాజీ సర్పంచ్ మృతికి పలువురి నివాళి

కనిగిరి రూరల్: జమ్ములమడక మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు మితికల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు మితికల వెంకటేశ్వర్లు భౌతిక కాయాన్ని ఆదివారం పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, సర్పంచ్ పాశం కొండయ్య, మాజీ సర్పంచ్ సీహెచ్ వెంకట నర్సయ్య తదితరులున్నారు.

వైభవంగా రథోత్సవం


వేణుగోపాల స్వామి కల్యాణం


వేణుగోపాల స్వామి రథోత్సవం

ఉలవపాడు: రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి రథోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. భక్తులు భారీగా హాజరై తమ కోర్కెలు నెరవేరాలని రథాన్ని లాగారు. మంగళ వాయిద్యాల నడుమ వేద పండితుల మంత్రోచ్ఛరణలతో పురవీధుల్లో రథోత్సవం నిర్వహించారు. ఉదయం స్వామి వారి కల్యాణం నిర్వహించారు. భక్తులు భారీగా హాజరై కల్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్నదానం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి జానకమ్మ ఏర్పాట్లు చేశారు. కందుకూరు, గుడ్లూరు సీఐలు వెంకట్రావు, సుబ్బారావు బందోబస్తులో పాల్గొన్నారు.


కల్యాణాన్ని తిలకించేందుకు హాజరైన భక్తులు